# రాజన్ననను దర్శించుకున్న ఐజీ రంగనాథ్ దంపతులు



వేములవాడ, మార్చి 18, (ప్రజా జ్యోతి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని సోమవారం ఐజి రంగనాథ్ దంపతులు దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐజి ఆలయంలోకి రాగానే అర్చకులు స్వస్తి స్వాగతం పలికారు. ఆలయంలో ప్రధాన మొక్కుబడి అయిన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొన్నారు. ఆశీర్వచనం మండపంలో అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందించి మిగతా 2లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం, మార్చి 19, 2024 పేజీలు : 6

# పకడ్బందీగా పది పరీక్షలు

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## పదో తరగతి పరీక్ష కేంద్రాల తనిఖీ



కరీంనగర్, మార్చి 18, (ప్రజా జ్యోతి): పదవ తరగతి పరీక్షలను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో మొదటి రోజు కరీంనగర్ పట్టణంలోని జ్యోతి నగర్ లో ఉన్న సెయింట్ ఆల్ఫోన్స్ పాఠశాల, మంకమ్మతోట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ధన్గర్ వాడి) లో పదో తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో మొత్తం ఎంత మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు. మొదటి రోజు ఎంత మంది హాజరయ్యారు.. కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనపై చీఫ్ సూపరింటెంట్లను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అధికారులు ఎలాంటి తప్పుదాలకు తావు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రశ్న పత్రాల మిగతా 2లో..

# జనశక్తి నక్సలైట్ల పేరుతో అమాయక ప్రజలను బెదిరిస్తే కఠిన చర్యలు

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



సిరిసిల్ల టౌన్: మార్చి 18(ప్రజా జ్యోతి): నక్సలైట్ల పేరుతో ప్రజలను బయభ్రాంతులకు గురి చేస్తూ పార్టీ ఫండ్ పేరిట డబ్బులు వసూళ్ళకి పాల్పడుతున్న పోకాల సాయి అనే వ్యక్తిని రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట్ పోలీస్ లు అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు జిల్లా ఎస్పీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణం సాయి నగర్ కు చెందిన పోకాల సాయి అనే వ్యక్తి ప్రభుత్వ నిషేధిత విప్లవ సంస్థ అయిన జనశక్తి మిగతా 2లో..



# బీఆర్ఎస్ పాలనలో పేద ప్రజలకు సరైన న్యాయం జరగలేదు

## పేదలకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలుచేస్తోంది

## ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్

## కాంగ్రెస్ చేరిన సెస్ డైరెక్టర్ కు స్వాగతం పలికిన 'ఆది'




వేములవాడ, మార్చి 18, : వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరు కొనసాగుతుంది. సోమవారం వేములవాడ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, వేములవాడ పట్టణ సెస్ డైరెక్టర్ నామాల ఉమా లక్ష్మీరాజం దంపతులు కాంగ్రెస్ పార్టీలో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస సమక్షంలో చేరడం జరిగింది.. వీరికి ప్రభుత్వం విప్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ప్రభుత్వ విప్ మిగతా 2లో..

# పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలి
- ఎన్నికల కోడ్ ఉల్లంఘున ఫిర్యాదుల కోసం 24 గంటలు 1950 టోల్ ఫ్రీ కాల్ సెంటర్ ఏర్పాటు
- సి విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘునలపై ఫిర్యాదు చేయవచ్చు
- లోక్ సభ సాధారణ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పాత్రికేయులతో ప్రెస్ మీట్ నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మార్చి -18:భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం లోక్ సభ సాధారణ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమవంతు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కోరారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల అధికారి మిగతా 2లో..

# ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

- 5నిమిషాలు ఆలస్యం అయిన అనుమతి
- ఉమ్మడి జమ్మికుంట లో1107మంది విద్యార్థులకు గాను ఇద్దరు గైర్హాజరు
- మండల విద్యాధికారి విడుపు శ్రీనివాస్



జమ్మికుంట, మార్చి18( ప్రజా జ్యోతి ):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి.ఉమ్మడి జమ్మికుంట మండల లో 8 పరీక్ష కేంద్రాలు ఉండగా ఉదయమే పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులను పరీక్ష సమయానికి సెంటర్లోకి అనుమతించారని మండల విద్యాధికారి విడుపు శ్రీనివాస్ తెలిపారు..నిర్ణీత పరీక్ష సమయానికి ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని చీఫ్ సూపరింటెండెంట్ , డిపార్ట్ మెంటల్ అధికారులకు తెలిపమని అన్నారు.. మొదటి రోజు తెలుగు పరీక్షకు జమ్మికుంట పట్టణంలో 5 పరీక్ష కేంద్రాలు ఉండగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 190 మంది విద్యార్థులు , జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 230 మంది మిగతా 2లో..

# పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

మొదటిపేజీ తరువాయి..
ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లతో కలిసి జిల్లాలో లోక్ సభ సాధారణ ఎన్నికల నిర్వహణపై ప్రెస్ మీట్ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమీషన్ లోక్ సభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 వరకు నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఓటరు జాబితా సవరణ తుది ఓటరు జాబితా ప్రకారం 7 లక్షల 15 వేల 735 మంది ఓటర్లు, 628 మంది సర్వీస్ ఓటర్లు, 53 మంది ఎన్.ఆర్.ఐ ఓటర్లు ఉన్నారని, మన పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 1850 పోలింగ్ కేంద్రాలలో మొత్తం 15 లక్షల 92 వేల 996 మంది ఓటర్లు 1395 మంది సర్వీస్ ఓటర్లు, 102 మంది ఎన్.ఆర్.ఐ ఓటర్లు ఉన్నారని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు సరి చూసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర 840 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్ కు రెండు కిలోమీటర్ల రేడియస్ లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని, అవసరమైన మేర 2291 బ్యాలెట్, 1243 కంట్రోల్ యూనిట్లు, 1264 వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎన్నికల కమీషన్ లోక్ సభ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వర్తిస్తుందని అన్నారు. కులం, మతం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించు కునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించరాదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 20 సర్వేలెన్స్ బృందాలను, 21 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, 14 వీడియో సర్వేలెన్స్ బృందాలను, 8 వీడియో వ్యూయింగ్ బృందాలు, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదులు స్వీకరించేందుకు 24 గంటల పాటు కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, సి -విజల్ యాప్ లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన వెంటనే గడువు లోపు అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదుపై చర్యలు తీసుకుంటారని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు,ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ ప్లేస్ లలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగిస్తామని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఆధారాలు లేకుండా 50వేలకు మించి నగదుతో ప్రయాణించవద్దని, ప్రతిరోజు తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లాలో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆధారాలు సమర్పించి గ్రీవెన్స్ కమిటీ నగదు విడుదల చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో పాత్రికేయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా పది పరీక్షలు

మొదటిపేజీ తరువాయి..
పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సెయింట్ ఆల్ఫ్స్ పాఠశాలలో దివ్యాంగులు పరీక్ష రాస్తున్న గదిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వారు పరీక్ష రాసే విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంత మంది రాస్తున్నారని తెలుసుకున్నారు. ఆయా చోట్ల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు వేణు కుమార్, బీ రమేశ్ బాబు, చీఫ్ సూపరిండెంట్లు మోహన్ రెడ్డి, ప్రమోద, డిఓ లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న ఐజీ రంగనాథ్ దంపతులు



మొదటిపేజీ తరువాయి..
ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఆలయ పర్యవేక్షకులు నాగుల మహేష్, డిఎస్పి నాగేంద్ర చారి, టౌన్ సిఐ కరుణాకర్, రూరల్ శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, పవన్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

మొదటిపేజీ తరువాయి..
విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆబాది జమ్మికుంట లో 175 మంది విద్యార్థులు, మాస్టర్ యస్ వి పాఠశాలలో 112 మంది విద్యార్థులు,ఆవాస విద్యాలయం పాఠశాలలో 230 మంది విద్యార్థులకు గాను ఒక్కరు గైర్హాజర య్యారని, జమ్మికుంట మండలంలోని వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 24మంది విద్యార్థులు హాజరయ్యారు.. జమ్మికుంట మండలంలో 961 మందికి గాను 960 మంది తెలుగు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు....ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 96 మంది విద్యార్థులకు గాను ఒక్క విద్యార్థి గైర్హాజరు కాగా టేకుర్తి గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో 50మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు.... ఉమ్మడి జమ్మికుంటలో 8 పరీక్ష కేంద్రాలకు గాను 1107 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 1105 మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారని తెలిపారు.... పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ప్రతిరోజు పరీక్ష సమయానికి గంట ముందు హాజరై ఎలాంటి భయాందోళనలు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు పొందాలని మండల విద్యాధికారి విదుపు శ్రీనివాస్ సూచించారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



మానకొండూరు, మార్చి 18 (ప్రజాజ్యోతి) కరీంనగర్ జిల్లా, మానకొండూరు మండలం, ముంజంపల్లి గ్రామం మీదుగా అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోరండ్ల గ్రామ శివారులో జిల్లా పౌర సరఫరాల అధికారులు సోమవారం పట్టుకున్నారు. టాటా ఏసీ ట్రాలీలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు పోరండ్ల శివారులో వాహన తనిఖీల నిర్వహించగా టిఎస్ 36టి 3228 నెంబర్ గల ట్రాలీ ఆటోలో సుమారు 32 క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టుబడగా,పట్టుబడ్డ బియ్యాన్ని సిద్దిపేట జిల్లాకు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీలో జిల్లా పౌరసరఫరాల అధికారి గౌరీశంకర్, కరీంనగర్ జిల్లా డీఎస్ఓ సురేందర్, తిమ్మాపూర్ డిటిసిఎస్ ఎం.వేణుగోపాల్, తిమ్మాపూర్ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాస్, కరీంనగర్ సిఎస్ ఇన్స్పెక్టర్ కమలేశ్వర్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పాలనలో పేద ప్రజలకు సరైన న్యాయం జరగలేదు

మొదటిపేజీ తరువాయి..
మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం ఆరు గ్యారెంటీలు,అమలు చేస్తుందని పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ద్వారానే న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నచ్చి కాంగ్రెస్ పార్టీలో ఇతర పార్టీలో నుండి పలువురు చేరడం జరుగుతుందన్నారు. నేటి నుంచి వారు కాంగ్రెస్ పార్టీలో కుటుంబ సభ్యులుగా ఉంటారని వారి యోగక్షేమాలను కాంగ్రెస్ పార్టీ చూస్తుందన్నారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు సామాజిక సేవకులకు,మేధావులకు విజ్ఞప్తి చేస్తున్నానని కాంగ్రెస్ పార్టీ ద్వారా పేద ప్రజలకు సేవ చేసేందుకు మరింత చేరువ కావాలని కోరుతున్నా అన్నారు. పది సంవత్సరాల బిఆరెస్ పాలనలో పేద ప్రజలకు సరైన న్యాయం జరగలేదన్నారు.. కేవలం ప్రకటనలకు పరిమితమైందని రంగు రంగుల బ్రోచర్లలో అభివృద్ధి తప్ప క్షేత్రస్థాయిలో ఎక్కడా కూడా జరగలేదన్నారు. గృహలక్ష్మి పథకంలో భాగంగా 200 వందల యూనిట్ల వరకు విద్యుత్ పై జీరో బిల్ ఇస్తున్నామని పేర్కొన్నారు.ఆర్టీసీ బస్ లో జీరో టికెట్ మాదిరిగా, జీరో కరెంటు బిల్లు ఇస్తున్నామని,గతంలో 500రూపాయలు ఉన్న సిలిండర్ ధరకే,నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అదే ధరకు ప్రజలకు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. వెళ్లిపోయిన 20 కోట్ల నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో విటిడిఏ సమావేశం ఏర్పాటు చేసి నిధులను తిరిగి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. వేములవాడ పట్టణాన్ని,దేవస్థానాన్ని రెండింటిని సమాంతరంగా అభివృద్ధి పథంలో తీసుకువెళ్తామని, అందుకు తగిన ప్రణాళికను రూపొందిస్తున్నామన్నారు. గుడి చెరువులో మురుగునీరు కలవకుండా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో శ్రీపాద ప్రాజెక్టుకి 1730 కోట్లు నిధులు కేటాయించిన గత పది సంవత్సరాలలో ఎలాంటి ముందడుగు జరగలేదన్నారు. నియోజకవర్గ పరిధిలో సాగునీటి రంగంలో ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా శ్రీపాద ప్రాజెక్టును మొదటి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని, సాక్షాత్తు అసెంబ్లీ బడ్జెట్ పుస్తకంలో పెట్టినట్లు గుర్తు చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు ప్రజలు సహాయ, సహకారాలు అందించాలన్నారు.

## జనశక్తి నక్సలైట్ల పేరుతో అమాయక ప్రజలను బెదిరిస్తే కఠిన చర్యలు

మొదటిపేజీ తరువాయి...
అరుణోదయ సంస్థ లలో పని చేస్తున్న అని అమాయక ప్రజలను బెదిరింపులకు పాల్పడుతూ పార్టీ ఫండ్ పేరిట ప్రజల వద్ద అధిక మొత్తంలో డబ్బులు వసూళ్లకు పాలపడు తున్న పోకాల సాయికుమార్ ని కొనరావుపేట్ పోలీస్ లు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. జనశక్తి నక్సలైట్ల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ డబ్బులు వసూలుకు పాల్పడే వారి సమాచారం,జనశక్తి పేరు మీద ఎవరైనా ఫోన్ కాల్ చేసి బెదిరించే వారి సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని జిల్లా పోలీస్ కార్యాలయంలో సమాచారం అందివ్వలని వారి మీద చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా మని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## సైబర్ మోసాలపై అవగాహన సదస్సు

**సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే www.cybercrime.gov.in నందు రిపోర్ట్ చేయండి**
**1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చెయ్యండి**
**సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి**

పెద్దపల్లి ప్రతినిధి (ప్రజాజ్యోతి) మార్చి 18: రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాసులు ఐపీఎస్., (ఐజి) ఆదేశాల మేరకు రామగుండం మున్సిపల్ ఆఫీస్ లో సైబర్ నేరాలపై, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు, క్రెడిట్ కార్డ్ రిలేటెడ్ ఫ్రాడ్స్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్ లోన్ యాప్ ల, ఓటీపీ, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్ ల గురించి, www. cybercrime. gov.in, సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట



వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్థాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ళ ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా https://cybercrime.gov.in/ ద్వారా ఫిర్యాదు చేయాలని బ్యాంక్ కస్టమర్ లకు సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అట్టెం. శంకర్, కానిస్టేబుల్స్, కుమార్,డీ. శ్రీనివాస్, నిమ్మతి శ్రీని వాసు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు



మల్యాల, మార్చి 18 (ప్రజాజ్యోతి): పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి ఉదయం 9.30 గంటలు నుంచి పరీక్షా ప్రారంభం కానుండగా గంట ముందే పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు చేరుకున్నారు,మొదటి రోజు పరీక్షకు విద్యార్థులు ఉదయం 8:30 గంటలకు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు మల్యాల మండలంలో మూడు పరీక్ష కేంద్రాలు మల్యాల మండల కేంద్రంలో,రామన్నపేట, తాటి పెల్లి గ్రామాలలో పరీక్షా కేంద్రాలలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఎలాంటి సమస్యలూ తలెత్తకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకున్నారు.పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లో పెట్టారు,విద్యార్థులకు అత్యవసర ప్రాథమిక వైద్య సదుపాయాలను కూడా సమకూర్చారు.



## ఎంపిఓపై మహిళా ఎంపీపీ దాడి హేయమైన చర్య

**ప్రభుత్వ అధికారిపై దాడిని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీల తో నిరసన.**

జమ్మికుంట, మార్చి 18 (ప్రజా జ్యోతి): నాగర్ కర్నూలు జిల్లా కోడేరు మండల ఎంపిఓ శ్రావణ్ కుమార్ పై ఎంపీపీ వెంకట రాధా చెప్పుతో దాడి చేయడం హేయమైన చర్య అని ఆ చర్యకు నిరసిస్తూ జమ్మికుంట మండల ఆఫీస్ ముందు నల్ల బ్యాడ్జి లతో సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు ఎంపీ ఓ పై మహిళా ఎంపీపీ తన ఛాంబర్ లోకి పిలిపించుకొని చెప్పుతో దాడి చేయడానికి నిరసిస్తూ జమ్మికుంట మండల పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిక్షణం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వ అధికారులు సిబ్బందిపై ప్రజా ప్రతినిధులు దాడులకు దిగడం హేయమైన చర్య అని ఇలాంటి వాటిని సహించేది లేదని భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం ఉద్యోగులను కాపాడాల్సిన బాధ్యత చేపట్టాలని వారు ఈ సందర్భంగా కోరారు. ప్రభుత్వ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగికి భద్రత లేకుండా పోతుందని ఈ విషయంలో చట్టం తన పని తాను చేసుకోబోతుందని మేము ఆశిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవో, ఏఈ పిఆర్ ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘ రాష్ట్ర చైర్మన్ గా మెట్టు సాయి కుమార్

**శుభాకాంక్షలు తెలిపిన కరీంనగర్ జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్**



జమ్మికుంట,మార్చి18 (ప్రజా జ్యోతి): తెలంగాణ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం రాష్ట్ర చైర్మన్ గా ఎన్నికైన మెట్టు సాయి కుమార్ ని హైదరాబాద్ లోని గాంధీభవన్ లో కరీంనగర్ జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్ కలిసి గజమాల వేసి,శాలువాతో సత్కరించారు..ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ తో బండి మల్లేష్ మాట్లాడుతూ మత్స్యకారుల సర్వతో ముఖఅభివృద్ధికి ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ముదిరాజ్ కులస్తులకు అండగా నిలవాలని వారు కోరినట్లు తెలిపారు..

## బ్యాంకింగ్ ఉచిత శిక్షణ ఉద్యోగ కల్పనకు మార్చి 25 వరకు దరఖాస్తులు ఆహ్వానం

**జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి -18 : హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ లో 2 నెలల నాన్ రెసిడెన్షియల్ ఫ్రీ ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు పెద్దపల్లి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రైనింగ్ ప్రోగ్రాం పూర్తయిన తర్వాత ప్రైవేట్ బ్యాంకుల్లో ప్లేస్ మెంట్ ఉంటుందన్నారు. గ్రాడ్యుయేట్, 26సంవత్సరాల కంటేతక్కువ వయస్సు ఉన్న అర్హులైన అభ్యర్థులు www.tsbcstudy-circle.cgg.gov.in వెబ్ సైట్ లో మార్చి 25 వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, కేవలం బీసీ అభ్యర్థులు మాత్రమే అర్హులని, ఆన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ను మార్చి 31న ఉమ్మడి జిల్లా కరీంనగర్ లో నిర్వహిస్తారనీ, అభ్యర్థి తల్లిదండ్రుల వార్షికాదాయం 5 లక్షల లోపు ఉండాలనీ, ఆన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్ లో వచ్చిన మార్కుల ఆధారంగా (30) మంది అభ్యర్థులను ఎంపిక చేసి ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందనీ, మరింత సమాచారం కొరకు 040-29303130 నందు సంప్రదించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

# నిద్రావస్థలో నిఘా ? మండలంలో వరుస చోరీలు

**నేరాల సంఖ్యను తగ్గించాలనే ఉద్దేశంతో గ్రామాల్లో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు**



గంభీరావుపేట మార్చి 18 (ప్రజా జ్యోతి): నిద్రావస్థలో నిఘా నేత్రాలుగంభీరావుపేట మండలంలోని గ్రామాల్లో పనిచేయని సీసీ కెమెరాలు రోజురోజుకూ పెరుగుతున్న చోరీలు నేరాల సంఖ్యను తగ్గించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు నిమ్మకుండిపోయాయి. మండలంలోని , గ్రామాల్లో చాలా చోట్ల వీటిని ప్రధానంగా పోలీసుల ప్రోద్బలంతో మండలంలోని అయ గ్రామల గ్రామ పంచాయతీకి వచ్చిన ఆదాయం తో , ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు రావడంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కెమెరాల వ్యవస్థ పూ ర్తిగా మూలన పడడంతో ప్రజాప్రతినిధులు, కొం దరు దాతలు చేసిన సహకారమంతా బూడిదలో పోసినట్టుఐంది. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులకు సమానం అన్న సూక్తిని పలు సందర్భాల్లో పోలీసు అధికారులు వల్లించినా ఆచరణలో సరైన పర్యవేక్షణ లేక పోవడంతో నిఘా వ్యవస్థ అంతా అస్తవ్యస్తంగా మారింది. ఇదిలా ఉంటే స్థానికంగా ఉండే పోలీసు అధికారులు వీటి ఏర్పాటులో అప్పట్లో కీలకంగా వ్యవహరించారు. మండలం లోని అయ గ్రామల ప్రజాప్రతినిధుల సహకారంతో డబ్బు ల సేకరణ జరిగింది. ఇలా అనేక గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఏర్పాటైన తొలిరోజుల్లో కొంత వరకు బాగానే పనిచేశాయి. కొన్ని చోరీలు సహితం ఈ కెమెరాల వల్ల పోలీసు అధికారులు ఛేదించగలిగారు. ప్రారంభం లో కొంత ఊరటనిచ్చినప్పటికీ పర్యవేక్షణ లేకపోవడంతో నిఘా వ్యవస్థ మూలన చేరింది. చిన్నచిన్న లోపాలతో కెమెరాలు పనిచేయడం లేదు, సీసీ కెమెరాలు పనిచేయడం లేదని తెలిసినా పోలీసు అధికారులు వాటికి మరమ్మతులు కూడా చేయించడం లేదు. వీటిని ఏర్పాటు చేయించడంలో ఉన్న శ్రద్ధ పని చేయించడంపై దృష్టి పెట్టడం లేదని చందాలు ఇచ్చిన దాతలు, పలువురు ప్రజాప్రతినిధులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఎంతో సదుద్దేశంతో డబ్బులు వెచ్చించి ఏర్పాటు చేసిన ని ఘా వ్యవస్థ మూణ్నాళ్ల ముచ్చటగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు.అయితే గ్రామాల్లో ఏర్పాటు చేసిన కెమెరాలు నాణ్యమైన కెమెరాలను ఏర్పాటు చేయలేదన్న విమర్శలు కూడా అప్పట్లో వెలువడ్డాయి. అందువల్లే కెమెరాలు సక్రమంగా పనిచేయడం లేదని, తక్కు వ దూరంలోనే కెమెరాల్లో వీడియోలు నమోదు అవుతున్నట్లుగా గుర్తించారు. గ్రామాల్లోని కెమెరాల నిఘా వ్యవస్థను పటిష్టంగా అమలు చే యాలని ప్రజలు కోరుతున్నారు.

**పెరుగుతున్న చోరీలు..**

మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో చోరీల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. ముఖ్యంగా దేవాలయాల్లో తాళాలు వేసిన ఇండ్లలో గల్ఫ్ కార్మికుల ఇండ్లలో రోజూ ఏదో ప్రాంతంలో చోరీలు జరుగుతూనే ఉన్నాయి. వీటిలో కొన్ని మాత్రమే కేసులు నమోదవుతుండగా, మరికొన్ని కేసుల వరకు రావ డం లేదు. పగలు. రాత్రి తేడా లేకుండా చోరీలు జరుగుతున్నాయి. వీటిలో కొన్ని పోలీసులు ఛేదిస్తుండగా, మరికొన్ని విచారణ స్థాయిలోనే కొనసాగుతున్నాయి. కొన్ని చోరీలు కేసుల నమోదు వరకు రా కుండానే వెనుతిరుగుతున్నాయి. పోయిన వస్తువులు విలువైనవా కాదా అని కాకుండా నేరస్తులను పట్టుకుని శిక్షిస్తే మళ్లీ అలాంటి సంఘటనలకు పాల్పడకుండా ఉంటారని బాధితులు వ్యక్తపరుస్తున్నారు. చోరీలు పెరుగుతున్నందున రాత్రిళ్ళో పెట్రోలింగ్ చేసే అధికారులు ప్రధాన కూడళ్లు, ఇతర ముఖ్యమైన ప్రదేశాల నుంచి ఫొటోలు దిగడం వరకే ప్రాధాన్యతనిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా నిఘా నేత్రాల మరమ్మత్తులు చేపట్టి అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు..

## మైనారిటీ గురుకులాలలో ప్రవేశాల కొరకు దరఖాస్తు గడువు మార్చి 31 వరకు పొడిగింపు

**జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మద్.**
**5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు, 6,7,8 తరగతులలో మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం**

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి -18: మైనారిటీ గురుకులాల పాఠశాల, కళాశాలల్లో ప్రవేశాల కొరకు మార్చి 31 వరకు గడువు పొడిగించడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల/కళాశాలలలో 5 వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కొరకు, అలాగే 6, 7, 8 తరగతులలో మిగిలిన సీట్లకు www.tmreis.telangana.gov.in వెబ్ సైట్ లో ధరఖాస్తు చేసుకోవాలని, ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే సమయంలో పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డ్, జనన ధృవీకరణ పత్రం లేదా స్టడీ సర్టిఫికేట్, కుటుంబ ఆదాయ సర్టిఫికేట్, కులం సర్టిఫికేట్ (అవసరమైనచో), సెల్ నంబరు, నివాస ధృవీకరణ సర్టిఫికేట్ జత చేయాలని అన్నారు. మైనారిటీ గురుకులాలలో ప్రవేశాలపై ఇతర వివరాలకు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి, పాఠశాలల లేదా కళాశాలల ప్రిన్సిపాళ్లను ( పెద్దపల్లి గర్ల్స్ స్కూల్ – 7331170848, పెద్దపల్లి గర్ల్స్ కాలేజీ – 9603313883, రామగుండం బాలుర స్కూల్– 7331170845, రామగుండం బాలుర కాలేజీ – 9948978628, మంథని గర్ల్స్ స్కూల్ - 7995057944, మంథని గర్ల్స్ కాలేజీ - 8096286629 నందు సంప్రదించాలని మొహమ్మద్ మేరాజ్ మహ్మద్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మంథని మున్సిపల్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన పెండ్రు రమాదేవి

**వైస్ చైర్మన్ గా శ్రీపతి బానయ్య ప్రమాణ స్వీకారం చేయించిన ప్రిసైడింగ్ అధికారి వి హనుమ నాయక్**



మంథని, మార్చి 18 (ప్రజాజ్యోతి)కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారిచే నియమించబడిన ఆధీకృత అధికారి వి.హనుమ నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణా రాష్ట్ర ఎన్నికల కమీషన్ నోటీఫికేషన్ సంఖ్య 261/TSEC-ULBs/2024,తేది:07.03.2024 ననుసరించి మంథని మున్సిపాలిటీ కార్యాలయములో చైర్ పర్సన్, వైస్-చైర్ పర్సన్ పరోక్ష ఎన్నిక (ఆకస్మిక) కొరకు సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించబడినది. అనంతరం చైర్ పర్సన్ ఎన్నికకు గాను పెండ్రి రమ ,13 వ వార్డు కౌన్సిల్ సభ్యులు గుండా విజయ లక్ష్మి 1వ వార్డు కౌన్సిల్ సభ్యులు చైర్ పర్సన్ గా ప్రతిపాదించగా, వేముల లక్ష్మి ,12వ వార్డు కౌన్సిల్ సభ్యులు బలపరచగా పెండ్రి రమ ,13 వ వార్డు మంథని మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా ఏకగ్రీవముగా ఎన్నికయ్యారు. తదుపరి వైస్ చైర్ పర్సన్ ఎన్నికకు గాను శ్రీపతి బానయ్య ,10వ వార్డు కౌన్సిల్ సభ్యులు చోప్పకట్ల హనుమంత రావు, 9వార్డు కౌన్సిల్ సభ్యులు వైస్ చైర్ పర్సన్ గా ప్రతిపాదించగా, వడ్లకొండ రవి,11వ వార్డు కౌన్సిల్ సభ్యులు బలపరచగా శ్రీపతి బానయ్య మంథని మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవముగా ఎన్నికయ్యారు. కౌన్సిల్ సభ్యులు గుండా విజయ లక్ష్మి,కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర, కొట్టే పద్మ, చొప్పకట్ల హనుమంత రావు,వడ్లకొండ రవి, వేముల లక్ష్మి,హాజరైనారు.







## కాంగ్రెస్ గూటికి సెస్ డైరెక్టర్ నామాల ఉమా-లక్ష్మీరాజం

**స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, మార్చి 18, (ప్రజాజ్యోతి): వేములవాడ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, వేములవాడ పట్టణ సెస్ డైరెక్టర్ నామాల ఉమా లక్ష్మీరాజం దంపతులు సోమవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఆనంతరారం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం ఆరు గ్యారెంటీలు, అమలు చేస్తుందని, పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ద్వారానే న్యాయం జరుగతుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

## ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులుగా బుర్ర లహరిక శేఖర్ గౌడ్



వేములవాడ, మార్చి 18, (ప్రజాజ్యోతి): వేములవాడ అర్బన్ మండల పరిషత్ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులుగా సంకేపల్లి ఎంపీటీసీ బుర్ర లహరిక శేఖర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన అర్బన్ మండల ఎంపీటీసీలకు బుర్ర లహరిక-శేఖర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా విజయ సాయి సెంట్రల్ హై స్కూల్ లో ఘనంగా సైన్స్ ఫెర్ కార్యక్రమం

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 18 ( ప్రజా జ్యోతి) : మెట్పల్లి పట్టణంలోని శ్రీ విజయ సాయి హై స్కూల్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచి అద్భుతమైన సైన్స్ మోడల్స్ ను తయారు చేసి వారి యొక్క ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఎంఈఓ చెరుకు రవీందర్ పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమాలతో విద్యార్థిని విద్యార్థుల ప్రదర్శించిన ప్రతిభ, నైపుణ్యత వెలుగులోకి వస్తుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ఎల్లవేళలా చేస్తూ ఉండాలని ఏ విద్యార్థికి ఇటువంటి మేధాశక్తి ఉందో తెలుస్తుందని రిటైర్డ్ ఎంఈఓ చెరుకు రవీందర్ కరస్పాండెంట్ పుల్ల ప్రదీప్ గౌడ్ లు కలిసి విద్యార్థులకు వారి యొక్క సందేశం ఇచ్చారు .ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పుల్ల లక్ష్మి , యజమాన్యం పుల్ల శ్రీరాం, భూపాల్ గౌడ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థుల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ 'ఆది'ని కలిసిన అర్బన్ వైస్ ఎంపీపీ వనపర్తి దేవరాజు



వేములవాడ, మార్చి 18, (ప్రజాజ్యోతి): వేములవాడ అర్బన్ మండలం వైస్ ఎంపీపీగా వనపర్తి దేవరాజు ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం అర్బన్ ఎంపిటిసిలతో, మండల కాంగ్రెస్ నాయకులతో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీకి ప్రభుత్వ విప్ శుభాకాంక్షలు తెలిపారు.

## కేశవపట్నంలో మెగా హెల్త్ క్యాంపు



శంకరపట్నం మార్చి 18 (ప్రజాజ్యోతి)కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నంలో సోమవారం వీనస్ హాస్పిటల్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆదర్శ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ కేక్ కట్ చేసి, మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభించారు. ఈ క్యాంపులో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకరపట్నం మండలం స్థానిక ప్రజలు వీనస్ హాస్పిటల్ లో అందిస్తున్న మెరుగైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీనస్ హాస్పిటల్ నిర్వాహకులు మామిడిపల్లి దిలీప్, సజ్జనం వేణు, అరుకాల సంతోష్ రెడ్డి, వేముల తిరుపతి, డా. ప్రేమ్ సాగర్, హాస్పిటల్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు నాంపల్లి తిరుపతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొజ్జ చంద్రమౌళి, ఉపాధ్యక్షులు దుర్గం తిరుపతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

- **జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**
- **సజావుగా ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి**
- **ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై సి-విజల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదులు అందించాలి**
- **రాజకీయ పార్టీల సమావేశాలు,ర్యాలీలకు ముందస్తు అనుమతి తప్పనిసరి**
- **ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు**
- **లోక్ సభ సాధారణ ఎన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**





పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి), మార్చి –18: లోక్ సభ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి లోక్ సభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 వరకు నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై నేరుగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి ఫిర్యాదు చేయవచ్చని, సి–విజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియోలతో ఫిర్యాదు చేయవచ్చని, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు 24 గంటల పాటు నమోదు చేయవచ్చని తెలిపారు.రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, సువిధా యాప్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని , రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలు లేదని అన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించవద్దని ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికల ప్రచారం పాఠశాలలో నిర్వహించవద్దని, ఎక్కడ చిన్న పిల్లలను ఉపయోగించడానికి వీలు లేదని, ప్రచారంలో భాగంగా వ్యక్తిగత విమర్శలు, దాడులు చేయరాదని, గతంలో పెద్దపల్లిలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించామని, ప్రస్తుతం అదే స్ఫూర్తితో రాబోయే లోక్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించేందుకు జిల్లాలో 24 గంటలు పనిచేసే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని, సి–విజల్ యాప్ లో నమోదైన ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు, బెదిరింపులకు గురి చేయడం, తప్పుడు ప్రచారాలు చేసే వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల అధికారి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితా లో నమోదు చేయాలని, ఓటర్ జాబితాలో తమ పేరును ప్రతి ఒక్కరు చెక్ చేసుకోవాలని, ఓటరు జాబితా లో పేరు లేని పక్షంలో దరఖాస్తు చేసుకోవాలని, నూతన ఓటరు నమోదు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి**

పెద్దపల్లి ప్రతినిధి (ప్రజా జ్యోతి), మార్చి 18: మార్చి 19న ఉదయం 10 గంటల నుంచి 11–30 గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించి శాస్త్రవేత్తలు రైతుల సందేహాలను నివృత్తి చేస్తారని, ఇట్టి కార్యక్రమాన్ని జిల్లాలోని మూడు రైతు వేదికలలో ప్రదర్శించు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు వీక్షించి సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరిలో ప్రస్తుతం పాటించవలసిన మెలకువలపై డాక్టర్ బి. శ్రీనివాస్ జగిత్యాల నుంచి రైతులకు సూచనలు అందిస్తారని, అనంతరం ఆయిల్ పామ్ సాగులో తీసుకోవాల్సిన మెలకువల గురించి డాక్టర్ రాజశేఖర్ కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వ విద్యాలయం నుంచి రైతులకు సలహాలు ఇస్తారని, డాక్టర్ కే.కవిత వేసవిలో సాగు చేసే కూరగాయలు వాటిపై వాడే పురుగు మందు అవశేషాల గురించి రైతులకు వివరిస్తారని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించు రైతు నేస్తం కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ బి. గోపి పాల్గొంటారని, రైతులంతా తమ, తమ రైతు వేదికల నుండి ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.



## 10వ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

సుల్తానాబాద్ మార్చ్ 18( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్ అనుమతి లేదని, ఎట్టి పరిస్థితులలో ఎవరు కూడా సెల్ ఫోన్ తీసుకుని వెళ్లకుండా పకడ్బందీగా చెక్ చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి తో పాటు అధికారులు పాల్గొన్నారు

## ఉచిత దంత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

సుల్తానాబాద్,మార్చ్ 18 ( ప్రజా జ్యోతి) : ఈనెల 20వ తేదీ బుధవారం రోజు జరిగే ఉచిత దంత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ పబ్లిక్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ పేర్కొన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఆవరణలో తెలంగాణ డెంటల్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్య నిపుణులతో ఉచిత దంత వైద్య శిబిరం, జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవునికి సోకే అన్ని రోగాలకు కారణం దంతాలు కాబట్టి దంతాలను రక్షించుకుంటే అన్ని అవయవాలు రక్షించుకోవచ్చు అని 20వ తేదీ బుధవారం రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు జరిగే ఈ ఉచిత దంత వైద్య శిబిరాన్ని ప్రజలు, తల్లిదండ్రులు,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఉచిత దంత వైద్య శిబిరా పోస్టర్ ఆవిష్కరించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ డెంటల్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు మణిదీప్ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణప్రియ,ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



సిరిసిల్ల టౌన్: మార్చి 18(ప్రజా జ్యోతి): సిరిసిల్ల పట్టణానికి చెందిన మడుపు రాజా గన్నారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతుని చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. సిరిసిల్ల టౌన్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజ్, కాసర్ల రాజు, రాపెల్లి కళ్యాణ్ పరామర్శలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి



ముస్తాబాద్ మార్చి 18( ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి వేములవాడ శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసును మర్యాదపూర్వకంగా కలిసి శనివారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు మండలంలోని చాలా మంది రైతుల వరి పంట నష్టం జరిగిందని,ఇట్టి విషయమై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నష్టపోయిన రైతులను వీలైనంత తొందరగా ఆదుకోవాలని కోరామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, ముస్తాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గజ్జల రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండం రాజిరెడ్డి మరియు ఉచ్చిడి బాల్ రెడ్డి పాల్గొన్నారు.



## 18 వ వార్డు పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడిగా నందకుమార్

మెట్ పల్లి ప్రతినిధి మార్చి 18 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలోని 18 వ వార్డు పద్మశాలి సేవా సంఘం నూతన అధ్యక్ష కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈసర్వసభ్య సమావేశ గౌరవ సలహాదారుల సమక్షంలో సోమవారం నూతన అధ్యక్షులుగా ధర్మపురి నందకుమార్, .ఉపాధ్యక్షులుగా గోలి సుధాకర్,కార్యదర్శి సంబారి శ్రీనివాస్,సహకార దర్శిగా గుంటుక అనిల్, క్యాషియర్ గుంటుక శ్యామ్,ముఖ్య గౌరవ సలహాదారులుగా కటుకం గంగారం, డాక్టర్ రాజా రత్నాకర్, మచ్చ తుకారం, రేణిగుంట వెంకటేష్, ఎలిగేటి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా కట్టే కోలా నరేందర్, అల్లే రవి, మిట్టపల్లి సాయి, చేన్న సత్య నారాయణ లను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. వీరిని సంఘ సభ్యులుఅభినందించారు.శాలువాతో సన్మానం చేసి అభినందించారు తమను ఏకగ్రీవ ఎన్నికలకు సహకరించిన సంఘ సభ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## అర్బన్ వైస్ ఎంపీపీ స్థానం కాంగ్రెస్ కైవసం

**వైస్ ఎంపిపిగా వనపర్తి దేవరాజ్**



వేములవాడ, మార్చి 18, (ప్రజాజ్యోతి): వేములవాడ మండల పరిషత్ కార్యాలయంలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్ సమక్షంలో వైస్ ఎంపిపి ఎన్నికను సోమవారం నిర్వహించగా, ఎంపీపీ స్థానం కాంగ్రెస్ కైవసం చేసుకుంది. వేములవాడ అర్బన్ వైఎస్ ఎంపిపి ఆర్సీ రావు (బిఅర్ఎస్) రాజీనామాతో ఖాళీ అయిన వైస్ ఎంపీపీ పదవి భర్తీకి మెజారిటీ సభ్యుల ఆమోదంతో, వైస్ ఎంపిపిగా దేవరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో వేములవాడ అర్బన్ వైస్ ఎంపీపీ స్థానం కాంగ్రెస్ కైవసం చేసుకుంది.

## నేడు శ్రీ లలిత మహాత్రిపుర సుందరి దేవి పీఠం నందు మహా చండీయాగం



జమ్మికుంట,మార్చి 18( ప్రజా జ్యోతి): హుజురాబాద్ మండలంలోని ఇ ఒదిరాన గ ర్ గ్రామంలోని శ్రీ లలితా మహాత్రిపుర సుందరి దేవి పీఠము నందు శ్రీ లక్ష్మీగణపతి నవగ్రహ రుద్ర స్వాహాకార లలితా మూల మంత్ర సహిత మహా చండీ యాగము మంగళవారం ఉదయం 8గంటలకు నిర్వహిస్తున్నట్లు ప్రధాన కార్యనిర్వాహకులు రేవూరి శ్రీవాణి–కళ్యాణ్ రామ్ శర్మ తెలిపారు..ఈ మహా చండీయాగం లో భాగంగా విశేష దివ్య మంగళ అభిషేకం,పట్టువస్త్ర ,పుష్ప అలంకరణ,విశేష కుంకుమార్చన,సామూహిక సువాసిని పూజ ,సామూహిక శ్రీ లలితా సహస్రనామ పారాయణము ఉందాని తెలిపారు.గృహ వాస్తు దోష నివారణకు, దారిద్ర్య దుఃఖ నివారణకు, దీర్ఘ వ్యాధి నివృత్తికి,సత్సంతాన సౌభాగ్య సిద్ధికి,దాంపత్య అనుకూలతను శీఘ్రముగా అనుగ్రహించునట్టి ఇట్టి యాగమునకు భక్తులందరూ భాగస్వామ్యము వహించి జగన్మాత కృపా కటాక్షమును పొందాలని ప్రధాన కార్యనిర్వాహకులు రేవూరి శ్రీవాణి–కళ్యాణ్ రామ్ శర్మ తెలిపారు..ఈ పూజ కార్యక్రమంలో పాల్గొనదలిచిన భక్తులు 9177025256 సంప్రదించాలని తెలిపారు..

# ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై నిర్భయంగా ఫిర్యాదు చేయండి

**--24 గంటలు అందుబాటులో కంట్రోల్ రూమ్**
**--1950, 18004254731 టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారమివ్వండి**
**--జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**--కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ప్రారంభం**






కరీంనగర్, మార్చి 18, (ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎక్కడైనా అక్రమంగా డబ్బు, మద్యం తరలించినా, పంపిణీ చేసినా, కోడ్ ఉల్లంఘన జరిగినా ప్రజలు నిర్భయంగా కంట్రోల్ రూమ్ కు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం కరీంనగర్ కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన జిల్లా కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంట్రోల్ రూమ్ లో 24 గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేపట్టామని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగితే 1950, 18004254731 టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం ఇవ్వవచ్చని సూచించారు. ఓటర్లను ప్రలోభపెట్టే అంశంపై ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో అధికారులు చేరుకొని విచారణ జరుపుతారని తెలిపారు. ఓటర్ కార్డు రాకున్నా, ఓటు హక్కు ఉన్నదా లేదా తెలుసుకోవడంతోపాటు పలు అనుమానాలను నివృత్తి కోసం ఆయా నంబర్లకు ఫోన్ చేయవచ్చని పేర్కొన్నారు. దీంతోపాటు సి విజిల్ యాప్ ను ఫోన్లో డౌన్లోడ్ చేసుకుని అందులో ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించారు. ఎక్కడైనా డబ్బులు, మద్యం పంచిన, అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఆందోళనలు నిర్వహించిన సి విజిల్ యాప్ లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. దీంతోపాటు ప్రచారము సభలు, సమావేశాలు, ర్యాలీలు జరుపుకునేందుకు, బ్యానర్లు, పోస్టర్లు, మైక్ లు, సౌండ్ బాక్స్ ల ఏర్పాటు కోసం సువిధ కింద ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు లేని వారు కొత్తగా నమోదు చేసుకునేందుకు ఏప్రిల్ 15 వరకు అనుమతి ఉన్నదని చెప్పారు. 18 ఏళ్లు దాటిన వారు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ ను జిల్లాలో పక్కాగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులంతా బాధ్యతగా పనిచేయాలని, దీంతో పాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, సిపిఓ కొమురయ్య, ఆర్డీవో కే మహేశ్వర్, కలెక్టరేట్ ఏవో సుధాకర్, నాగార్జునతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## లోక్ సభ ఎన్నికల్లో అవినీతి, హింస నిర్మూలనకు పాత్రికేయులు కృషి చేయాలి




**-పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ ఆనంద బోస్**
**-కోల్ కతాలో ప్రారంభమై ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ సమావేశాలు.**

కరీంనగర్, మార్చి 18, (ప్రజాజ్యోతి): లోక్ సభ ఎన్నికల్లో జర్నలిస్టులు బాధ్యతగా వ్యవహరించి, అవినీతి, హింసలను అరికట్టేందుకు కృషి చేయాలని పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ సీవీ ఆనంద బోస్ పిలుపునిచ్చారు. మీడియా వల్లనే దేశంలో ప్రజాస్వామ్యం నిలబడిందని, రాబోయే రోజుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణకు, అవినీతి నిర్మూలనకు పాత్రికేయులు మరింత కృషి చేయాలని కోరారు. ఆదివారం కోల్ కతా లోని ఇండీ స్మార్ట్ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో రెండు రోజుల ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే) వర్కింగ్ కమిటీ సమావేశాలు, పీటీఐ ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశాలను గవర్నర్ ఆనంద బోస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా పీపుల్స్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాగా ప్రజల పక్షాన నిలబడిందని అభివర్ణించారు. ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే సెక్రటరీ జనరల్ విపిన్ దులియా, పీటీఐ ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ జనరల్ బలరాం సింగ్ దహియా, ఇందుకాంత్ దీక్షిత్, ఎన్ యుజే శర్మ సాహు,ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం(తెలంగాణ), వర్కింగ్ కమిటీ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, తెలంగాణ ప్రతినిధులు కుడితాడు బాపురావు, బండి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రతినిధులు గవర్నర్ ఆనంద బోస్ ను సన్మానించారు.



## బార్ అసోసియేషన్ ఎన్నికల పోటీకి ఐదుగురి నామినేషన్

**ఎన్నికల అధికారి కే విద్యాసాగర్ రావు**

వేములవాడ, మార్చి 18, (ప్రజాజ్యోతి): వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల కొరకు ఎన్నికల అధికారి నోటిఫికేషన్ విడుదల చేయడంతో సోమవారం కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో ఎన్నికల వాతావరణం మొదలైంది. వివిధ పదవులకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగగా, మొదటిరోజు ప్రెసిడెంట్ గా గుడిసె సదానందం, జనరల్ సెక్రటరీగా అవధూత రజనీకాంత్, కోశాధికారిగా బొడ్డు ప్రశాంత్ కుమార్, జూనియర్ ఈసీ మెంబర్ గా భీమ మహేష్ బాబు, వంశీకృష్ణలు నామినేషన్ వేసినట్టు బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారి కే విద్యాసాగర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

# అక్రమ నగదు, మద్యం తరలింపును అడ్డుకోండి



**ప్రతి వాహనాన్ని తనిఖీ చేయండి**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**అర్నకొండలోని చెక్ పోస్ట్ పరిశీలన**



కరీంనగర్, మార్చి 18, (ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నగదు, మద్యం, ఇతర వస్తువుల అక్రమ తరలింపును అధికారులు అడ్డుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం కరీంనగర్ జిల్లా సరిహద్దు చొప్పదండి మండలం ఆర్నకొండలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వాహనాల తనిఖీకి సంబంధించిన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చెక్ పోస్ట్ లో వసతుల కల్పన ఎలా ఉందని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘాను పటిష్టం చేయాలన్నారు.



వాహనాల నంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, నగదు, మద్యం, ఇతర వస్తువుల అక్రమ తరలింపును అడ్డుకొని తీరాలని పేర్కొన్నారు. అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా వాహనాల తనిఖీని స్వయంగా కలెక్టర్ పరిశీలించారు. తహసిల్దార్, ఎస్ఐ ని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, తహసిల్దార్ నరేందర్, ఎస్సై ఉపేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమైక్య చైర్మన్ గా మెట్టు సాయికుమార్



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 18 ( ప్రజా జ్యోతి) : తెలంగాణ మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య ఛైర్మెన్ గా హైదరాబాద్ కి చెందిన మెట్టు సాయి కుమార్ నామినేట్అయ్యినందుకు సీఎం ఏనుముల రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలుపుతూ మెట్టు సాయి కుమార్ గంగపుత్రుణ్ణి జగిత్యాల జిల్లా డి ఎఫ్ సి ఎస్ జిల్లా ఛైర్మెన్ పల్లికొండ ప్రవీణ్, గల్ఫ్ గంగపుత్ర ఐక్యతసంఘమువ్యవస్థాపకులు సముద్రాల తిరుపతి జగిత్యాల జిల్లా యువజన సంఘము అధ్యక్షులు పల్లికొండ రవి వర్మ అలాగే రాష్ట్ర నాయకులు టి ఆర్ జి ఎస్ అధ్యక్షులు మెట్టు ధనరాజులు కలిసి మెట్టు సాయికుమార్ ఇంటిలో సోమవారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మెట్టు సాయి కుమార్ మాట్లాడుతూ గంగపుత్రుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా గంగపుత్రులకు భరోసా ఇచ్చారు



## ఎం హెచ్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవం

శంకరపట్నం, మార్చ్ 18 (ప్రజాజ్యోతి) మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ హక్కుల పరిరక్షణ సమితి 15వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు సముద్రాల సంపత్ హాజరై కేక్ ను కట్ చేశారు. అనంతరం కూడలిలో స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కరీంనగర్ జిల్లా జి అధ్యక్షుడు మంద శ్రీనివాస్ మాదిగ, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నియోజకవర్గ ఇన్చార్జ్ దేవనూర్ కిష్టయ్య, దేవునూరి వెంకటేష్ , శ్రీధర్, బొజ్జ శంకర్, బొజ్జ రాజు తిరుపతి, మేకల సుభాష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్, డిగ్రీ కోర్సులలో ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం

**బీసీ గురుకుల విద్యా సంస్థల ప్రాంతీయ సమన్వయ అధికారి గౌతం కుమార్ రెడ్డి**

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మార్చి 18: మహాత్మా జ్యోతి బా పూలే తెలంగాణ బిసి సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు నిర్వహించే ఆర్.జే.సి.– సెట్, బి.సి., ఎస్సీ, గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కొరకు నిర్వహించే ప్రవేశ పరీక్ష ఆర్.డి.సి.– సెట్ కు ఏప్రిల్ 12 లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ బీసీ గురుకుల విద్యా సంస్థల ఉమ్మడి కరీం నగర్ ప్రాంతీయ సమన్వయ అధికారి ఎం.గౌతం కుమార్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ కోర్సులలో 2024–25 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కొరకు నిర్వహించే ఆర్.జే.సి సెట్–2024 కొరకు అర్హులైన 10 వ తరగతి ( ప్రస్తుతం పరీక్షలు రాస్తున్న) విద్యార్థుల నుండి , అదే విధంగా డిగ్రీ కళాశాలలో ప్రవేశం కొరకు నిర్వహించే ఉమ్మడి ఆర్.డి.సి సెట్ కొరకు అర్హులైన ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలు రాసిన (2023–24 రెగ్యులర్ ) విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 13 బాలుర గురుకుల జూనియర్ కళాశాలలు, 13 బాలికల జూనియర్ కళాశాలలు ఉన్నాయని, వీటిలో ఎంపీసీ, బైపిసి , సిఇసి, ఎంఇసి, హెచ్ఇసి లతో పాటు వృత్తి విద్యా కోర్సులు కూడా ఉన్నాయని తెలిపారు. డీగ్రి కోర్సులు , ఇతర వివరాలకు, దరఖాస్తు చేయడానికి www.mjptbcwreis.telangana.gov.in వెబ్ సైట్ ను సందర్శించాలని, ఆసక్తి అర్హత గల విద్యార్థులు రెండు వందల రూపాయలు దరఖాస్తు రుసుము చెల్లించి ఏప్రిల్ 12 లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 28న నిర్వహించ బడుతుందని ప్రాంతీయ సమన్వయ అధికారి ఎం.గౌతం కుమార్ రెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

## 10వ తరగతి పరీక్షా నిర్వహణ తీరును పరిశీలన

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి –18: సుల్తానాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, 10వ తరగతి పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్ అనుమతి లేదని, ఎట్టి పరిస్థితులలో ఎవరు కూడా సెల్ ఫోన్ తీసుకుని వెళ్లకుండా పకడ్బందీగా చెక్ చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు, తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య

**చరిత్ర నేటి తరానికి, ముందు తరాలకి తెలియాల్సిన అవసరం ఎంతో ఉంది: దొడ్డి చంద్రం**

సిరిసిల్ల టౌన్: మార్చి 18(ప్రజా జ్యోతి): ఆదివారం హైదరాబాదులోనీ కోటిలో ఉన్న బీసీసీఈ భవనంలో దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ 33 జిల్లాల జిల్లా కమిటీల మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి దొడ్డి కొమరయ్య సినిమా డైరెక్టర్ ఎం సేనాపతి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య మనవడు దొడ్డి చంద్రం హాజరై మాట్లాడుతూ... దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణం కోసం దర్శకుడు సేనాపతి తెలంగాణలో ఉన్న 33 జిల్లాలనూ తిరుగుతూ ప్రతి జిల్లాలో అన్ని కుల సంఘ నాయకులకు ఒకచోట కూర్చోబెట్టి సినిమా నిర్మాణం గురించి వివరిస్తూ, సినిమా నిర్మాణం కోసం సబండవర్గాలతో జిల్లా కమిటీలు వేస్తూ అందరిని భాగస్వామ్యం చేయడం చాలా గొప్ప ప్రయత్నం అని అన్నారు. ప్రపంచ సినీ చరిత్రలో ఏ దర్శకుడు కూడా ఈన్ని వర్గాల ప్రజలతో సినిమా తీయలేదు అని అన్నారు. గతంలో దొడ్డి కొమరయ్య చరిత్రను కావాలనే కొందరు బయటికి రాకుండా అడ్డుకుంటున్నారని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణలో ఉన్న అన్ని సబ్బండ వర్గాల ప్రజల ద్వారా ఈ సినిమాను నిర్మించడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుంది అని తెలిపారు. దొడ్డి కొమరయ్య కోరుకున్న సమ సమాజ స్థాపనకై ప్రతి



ఒక్కరు పోరాడాలని అన్నారు. ఈ చిత్ర నిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న తెలంగాణలో ఉన్న అన్ని సబ్బండ వర్గాల ప్రజలకు తాను మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్న అని అన్నారు. చిత్ర దర్శకుడు సేనాపతి మాట్లాడుతూ 8 నెలలుగా 33 వారాలు, 250 రోజులుపాటు 15 వేల కిలోమీటర్లు తిరిగి ఇప్పటివరకు తెలంగాణలో ఉన్న 33 జిల్లాలలోని అన్ని సబ్బండ వర్గాల ప్రజల చేత జిల్లా కమిటీలు వేశాను అని అన్నారు. జిల్లా కమిటీలు వెయ్యడం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్న అని అన్నారు. దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా ఈ సినిమా షూటింగ్ని వచ్చేనెల 3 తేదీన జనగామ జిల్లా దేవరుప్పల మండలం కడివెండి గ్రామంలో తెలంగాణలో ఉన్న 150 కులాల రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీ నాయకుల సమక్షంలో దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణం కోసం ఏర్పడ్డ 33 జిల్లాల జిల్లా కమిటీల నిర్వహణలో షూటింగనీ చాలా పెద్ద



ఎత్తున ప్రారంభిస్తున్నాం అని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి వచ్చిన దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ జిల్లా చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కన్వీనర్లు, కో కన్వీనర్లు మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు కంది సూర్యనారాయణ, మర్కంటి భూమన్న, పచ్చిపాల సుబ్బయ్య, దూడల బుచ్చయ్య, ముంజల బిక్షపతి గౌడ్, బల్దే మల్లేశం, టి ఎన్ స్వామి, రావుల సురేష్, చౌదర్పల్లి పర్వతాలు, సిరిగిరి కృష్ణ, మురలీకృష్ణ ఆచారి, భగవాన్ దాస్, కొంగల పాండు, బొగ్గు ఆంజనేయులు, సునీల్ చంద్ర, పోతిరెడ్డి రమణ, కొత్తపల్లి మల్లయ్య, సాప శివ రాములు నేత, రాజకుమార్, గుడిపల్లి ఓడేలు, పంబాల దుర్గాప్రసాద్, హనుమంతుల రామ్ జోషి, ఓంకార్, ఈ రాజ్ కుమార్, లక్ష్మణ్ నాయక్, జెల్లీ స్రవంత్, గువ్వల శ్రీనివాసులు, దేవరపాగ కృష్ణయ్య, డి మౌనిక, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

**మహిళలను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు**



గంభీరావుపేట మార్చి 18 ( ప్రజా జ్యోతి) : మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా షీటీమ్స్ ని సంప్రదించలి అని తెలిపారు. గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ. విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా,మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులకు తెలుపాలన్నారు. మహిళలు సామాజిక మాద్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని,వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నేరుగా 8712656425 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులువెంకటరామారావు ఉపాధ్యాయులువిద్యార్థినీ, విద్యార్థులు మరియు ఉపాధ్యాయ బృందం మరియు సి టీం సభ్యులు ఉమెన్స్ ఏసి ప్రమీల, ప్రియాంక, రమాదేవి , శ్రీధర్ పాల్గొన్నారు.



## ప్రజల్లో నమ్మకాన్ని చేకూర్చేలా బి ఎస్ ఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ ర్యాలీ

**బి ఎస్ ఎఫ్ పోలీసులకు మంగళ హారతి తో,పూలతో స్వాగతం పలికిన మహిళలు**

**పార్లమెంట్ ఎన్నికలలో అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి**

జమ్మికుంట, మార్చి 18(ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలలో సందర్భంగా జమ్మికుంట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బిఎస్ఎఫ్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్ ర్యాలీ జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామం,వావిలాల గ్రామంలో నిర్వహించారు..ఫ్లాగ్ మార్చ్ లో బిఎస్ఎఫ్ పోలీసు బలగాలకు గ్రామాల్లో మహిళలు,మంగళహారతి ఇచ్చి, వీర తిలకం దిద్దుతూ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా హుజురాబాద్ డివిజన్ ఏసిపి శ్రీనివాస్ జీ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల భాగంగా ప్రజల్లో ఓటుపై నమ్మకాన్ని, విశ్వాసన్ని కల్గించే దిశగా పోలిస్, బిఎస్ఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని తెలపారు.ఓటర్లు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛ గా వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు.ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం హుజురాబాద్ ఆర్డివో రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాలను అతి సమస్యాత్మకంగా ఉన్న వాటిని గుర్తించినందున ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు.ప్రజలందరూ స్వతంత్రంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హుజరాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ, పట్టణ సీఐ రవి, జమ్మికుంట పోలీస్ శాఖ సిబ్బంది,మహిళలు, పాల్గొన్నారు.

# పకడ్బందీగా 10వ తరగతి పరీక్షల నిర్వహణ

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **10వ తరగతి తెలుగు పరీక్షకు 7,716 మంది హాజరు**
- **రంగంపల్లి లోని సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షల కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) , మార్చి –18: జిల్లాలో పకడ్బందీగా 10వ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం రంగంపల్లిలోని సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, 10వ తరగతి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.పెద్దపల్లి జిల్లాలో గత కొన్ని నెలలుగా పదవ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని వంద శాతం ఉత్తీర్ణత సాధన దిశగా ప్రత్యేక కార్యాచరణ అమలు చేశామని, ప్రస్తుతం విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాలలో ఎట్టి పరిస్థితులలో ఎవరు కూడా సెల్ ఫోన్ తీసుకుని వెళ్లకుండా పకడ్బందీగా చెక్ చేస్తున్నామని, పరీక్ష కేంద్రాలకు ఎవరికి సెల్ఫోన్ అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలకు సకాలంలో విద్యార్థులు చేరుకునేందుకు అవసరమైన రవాణా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యా శాఖ అధికారి ఈరోజు 5 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లాలో మొదటి రోజు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి పేర్కొన్నారు.జిల్లాలో 45 పరీక్షా కేంద్రాలలో సోమవారం నిర్వహించిన పదవ తరగతి తెలుగు పరీక్షలో 7,725 విద్యార్థులకు గాను 7716 మంది విద్యార్థులు హాజరు కాగా, 99.9 శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 17 పరీక్షా కేంద్రాలు, డి.ఈ.ఓ. 5 పరీక్షా కేంద్రాలను సందర్శించారనీ, మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.